ప్రత్యక్ష సాక్షి
తెలుగు దినపత్రిక
RNI No.APTEL/2011/38267

విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 15 సంచిక : 289 శనివారం 06-06-2026
ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

# జనాభా ప్రాతిపదికన మున్నూరుకాపు సామాజిక వర్గానికి చెందిన ఆది శ్రీనివాస్‌కు మంత్రివర్గంలో అవకాశం కల్పించాలి

## తెలంగాణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి

ప్రత్యక్ష సాక్షి హైదరాబాద్

తెలంగాణలో అత్యధిక జనాభా కలిగి ఉండి, ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే బలమైన శక్తిగా ఉన్న మున్నూరు కాపు సామాజిక వర్గానికి మంత్రివర్గంలో చోటు కల్పించకపోవడం విచారకర మనీ, మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షుడు, టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్ర వారం ఒక ప్రకటన విడుదల చేశారు. తక్షణమే మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు త్వరలో విస్తరించబోయే రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు కల్పించాలని తెలంగాణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి సిఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గతంలోని అన్ని ప్రభుత్వాలు మున్నూరు కాపులకు మంత్రివర్గంలో చోటు కల్పించాయనీ, ఈసారి కూడా సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి మున్నూ రు కాపు సామాజిక వర్గానికి చెందిన ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు త్వరలో విస్తరించబోయే రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు కల్పించాలని శేర్ నర్సారెడ్డి కోరారు. రాష్ట్ర మంత్రివర్గంలో మున్నూరు కాపులకు చోటు లేకపోవడం దురదృష్టకరమనీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడా నికి మున్నూరు కాపుల కృషి ఎంతో ఉ ఒదన్నారు. తెలం గాణ రాష్ట్రంలోని బిసి జనా భాలో అత్యధిక శాతం



మంది ఉన్న మున్నూరు కాపు సామా జిక వర్గానికి చెందిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు త్వరలో విస్తరించబోయే రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు కల్పించాలనీ, నామినేటెడ్ పోస్టుల్లోనూ సముచిత స్థానం కల్పించి మున్నూరు కాపు సామాజిక వర్గానికి తగు న్యాయం చేకూర్చాలని తెలంగాణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి సిఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలే మార్గం : మంత్రి పొన్నం

(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్)

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు వచ్చి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని డీర్ పార్కులో నిర్వహించిన "అమ్మ పేరిట ఒక మొక్క" కార్యక్రమంలో మంత్రి మొక్కలు నాటి సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, చీఫ్ కన్జర్వేటివ్ ఆఫీసర్ క్షితిజ, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, ఆర్టీఏ సభ్యుడు పడాల రాహుల్, డీఎఫ్‌వో సత్యనారాయణతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మాటలకే పరిమితం కాకుండా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. గతంలో సిద్ధిపేట జిల్లాలో అటెండర్ నుంచి జిల్లా కలెక్టర్ వరకు దాదాపు 11 వేల మంది ఒకేసారి మొక్కలు నాటిన విషయాన్ని గుర్తు చేశారు. కరీంనగర్ జిల్లాలో కూడా అలాంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

హుస్నాబాద్ నియోజకవర్గంలో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టామని, ప్రతి గ్రామంలో ఐదుగురు సభ్యులతో కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో నిర్మిస్తున్న నాలుగు లక్షల ఇందిరమ్మ ఇళ్ల వద్ద కరివేపాకు, మునగ, జామ వంటి ఉపయోగకరమైన మొక్కలను నాటాలని సూచించారు. రోడ్లకు ఇరువైపులా, ప్రభుత్వ స్థలాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ నగరం ఢిల్లీ తరహాలో కాలుష్యానికి గురికాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈవీ పాలసీ అమలు చేస్తోందని, ఇందుకోసం సుమారు రూ.1,200 కోట్ల పన్ను రాయితీలు కల్పించిందన్నారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో వర్షపు నీటిని సంరక్షించేందుకు ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని సూచించారు. "ప్రకృతిని రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుంది. వృక్షో రక్షతి రక్షితః అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలి. ప్రధాని పిలుపు మేరకు అమ్మ పేరిట ఒక మొక్క నాటి సంరక్షించాలి"



అని మంత్రి అన్నారు.

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ రానున్న నాలుగు నెలల్లో విస్తృత స్థాయిలో మొక్కలు నాటేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన మొక్కలను నర్సరీల్లో పెంచుతున్నామని, కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ మన పూర్వీకులు నాటిన మొక్కల వల్లే నేడు మనం స్వచ్ఛమైన వాతావరణాన్ని అనుభవిస్తున్నామని, అదే విధంగా భావితరాల కోసం మనం కూడా మొక్కలు నాటాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో ఆరు నర్సరీలను ఏర్పాటు చేశామని, ఇంటింటికీ మొక్కలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ ఏడాది నగరంలో 7.50 లక్షల మొక్కలు నాటే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. చీఫ్ కన్జర్వేటివ్ ఆఫీసర్ క్షితిజ మాట్లాడుతూ "అవర్ క్లైమేట్ -- అవర్ ఫ్యూచర్, నేచర్ ఈజ్ ఇన్స్పిరేషన్" అనే థీమ్‌తో ఈ ఏడాది పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని పార్కుల్లో మొక్కలు నాటాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, అశ్విని తానాజీ వాకడే, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కూడా పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం అధికారులు, విద్యార్థులతో కలిసి పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలు, పచ్చదనం అవసరంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : చైర్ పర్సన్

డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ సంధ్యారాణి అన్నారు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ మరిదిలో మొక్కలు నాటారు ప్రతి ఒక్కరూ తప్పకుండా కనీసం ఒక మొక్క నైనా నాటి వాటిని రక్షించాలని పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యతని పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సంధ్యారాణి మాట్లాడుతూ, పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు పర్యావరణ అసమతుల్యత కారణంగా భవిష్యత్ తరాలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతోందని పచ్చని చెట్లు మనకు ప్రాణవాయువు ఆక్సిజన్ ను అందించడంలో తోడ్పడతాయని పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. "పచ్చని చెట్లు -- ప్రగతికి మెట్లు" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాల్లో, కార్యాలయాల్లో ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు.



మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని పెంచి పెద్ద చెట్లుగా తీర్చిదిద్దే బాధ్యత కూడా ప్రతి పౌరుడిపై ఉందన్నారు. పరిశుభ్రమైన పరిసరాలు, పచ్చదనంతో కూడిన వాతావరణం మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, అందరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ మిట్టపల్లి సరిత మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టు పనుల నాణ్యతలో ఎటువంటి రాజీ పడొద్దు : సీఎం రేవంత్ రెడ్డి





(నాగర్‌కర్నూల్)

నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నార్లాపూర్ ప్యాకేజీ-2, ప్యాకేజీ-3 కాలువల నిర్మాణ పనుల పురోగతిని సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి ముఖ్యమంత్రితో కలిసి కాలువల నిర్మాణ పనులను సందర్శించి, జరుగుతున్న పనుల ప్రగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, పాలమూరు ప్రాంతానికి సాగు మరియు తాగునీటి అవసరాలను తీర్చే లక్ష్యంతో ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. అంతకు ముందు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల సమీక్షకు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండో రోజు శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యటిస్తున్నారు.

నిన్న రాత్రి సోమశిల వద్ద ఉన్న అతిథి గృహంలో బస చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి ఉదయం కొల్లాపూర్ లోని మంత్రి జూపల్లి కృష్ణారావు ఇంటికి విచ్చేయగా స్థానిక ప్రజాప్రతినిధులు పుష్పగుచ్చాలు, మొక్కలు అందజేసి, శాలువాలతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి ఇంట్లో అల్పాహారం తిన్న అనంతరం అక్కడికి విచ్చేసిన పలువురు ప్రజా ప్రతినిధులు, నేతలకు కరచాలనం చేస్తూ మాట్లాడారు. కార్యకర్తలకు, అభిమానులకు అభివాదం చేసిన ముఖ్యమంత్రి అక్కడి నుంచి సమీపంలోని ఎల్లూరు పంపు హౌస్ వద్దకు బయలుదేరారు. ఈ పర్యటనలో పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నార్లాపూర్ రిజర్వాయర్ డెలివరీ సిస్టర్న్‌ను పరిశీలిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, చీఫ్ ఇంజనీర్ విజయ భాస్కర్, ఇంజనీరింగ్ అధికారులు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, ఇంజనీరింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# యోగ పట్ల ప్రతి ఒక్కరు ఆసక్తి పెంచుకోవాలి : లైన్స్ క్లబ్






పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి లైన్స్ క్లబ్ యోగ పట్ల ప్రతి ఒక్కరు ఆక్తి పెంచుకోవాలని లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ సొత్తుకు సుదర్శన్, నర్సింగరావు పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా విలేజ్ మందమర్రిలో ని రామాలయం సమీపంలో యోగ పై ఉచిత శిక్షణ ఇస్తున్నారని ప్రతి ఒక్కరు యోగ చేయాలని, యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని అనేక రకాల రుగ్మతలు,నయమవుతాయని వారు పేర్కొన్నారు. ఈనెల 10వ తేదీన శిక్షణ చివరి రోజు కావడంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శిక్షణకు హాజరైన వారిలో మంచి ప్రదర్శన కనబరిచిన యోగ నేర్చుకున్న వారికి మొదటి,రెండవ, మూడవ బహుమతులు అందజేస్తామని వారు పేర్కొన్నారు. విలేజ్ మందమర్రిలో నరసింగరావు ప్రణతి దంపతుల ఆధ్వర్యంలో, శ్రీమతి మీనాక్షి యోగా పిరమిడ్ ధ్యానం శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి లైన్స్ క్లబ్ అధ్యక్షులు పూసాల వెంకటరత్నం,పోలు శ్రీనివాస్, జాకీర్,అనిత,లూథర్,ఆలయ పూజారి,తదితరులు, పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

## జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి

ప్రత్యక్ష సాక్షి మెట్ పల్లి టౌన్ ప్రతినిధి

జగిత్యాల జిల్లా మెట్‌పల్లిహౌమన చుట్టూ ఉన్న గాలి నీరు నేలహౌహౌచెట్లు మరియు వన్యప్రాణులను సంరక్షించడమే పర్యావరణ రక్షణ అని, ఇది మన అందరి బాధ్యత అని మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి అన్నారు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆమె మెట్ పల్లి కోర్టు ఆవరణలో అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడటానికి, మొక్కలు నాటడంతో పాటూ కాలుష్య నివారణకు భారత ప్రభుత్వం 'పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 తీసుకువచ్చిందన్నారు మానవ మనుగడకు, ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం పర్యావరణ రక్షణ అత్యంత ఆవశ్యకమని అన్నారు. నేడు కాలుష్యం, అడవుల నరికివేత వల్ల ప్రకృతి సమతౌల్యం దెబ్బతింటోందని దీనిని నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు ఈ కార్యక్రమం లో అటవీ శాఖ అధికారులు అరుణ్ కుమార్, మౌనిక, చైతన్యశ్రీ, ప్రదీప్, మధుసూదన్ సాయిరాం నవీన్ కుమార్గ ణేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రామ్



రెడ్డిహౌహౌప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్ న్యాయవాదులు జిల్లా వెంకటేశ్వర్లు మగ్గిడి వెంకట నర్సయ్య, కుమారం శ్రీనివాస్ గంద్ర ప్రవీణ్ రావు, గడ్డం శంకర్ రెడ్డి, పోలకొండ దయాకర్ వర్మ, బోడ లక్ష్మణ్‌హౌహౌబద్దం లక్ష్మారెడ్డిహౌహౌఒజ్జెల శ్రీనివాస్‌హౌహౌపసునూరి సుదర్శన్, నేరెళ్ల శ్రీధర్, మన్నె గంగాధర్ బిగుల్లా శంకర్ నీరటి రమణ, తలారి రాజశేఖర్ఆకుల సురక్ష, మామిడిపల్లి విజయలక్ష్మిహౌహౌకాజీపేట స్రవంతిహౌహౌమాలేపు సంధ్యారాణి మరియు కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సండ్రోనిపల్లిలో యువకుడు ఉరేసుకొని ఆత్మహత్య

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి, మండలం సండ్రని పల్లి గ్రామంలో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై మందమర్రి ఎస్సై జి. నరేష్ కేసు నమోదు చేశారు. ?ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సండ్రనిపల్లి గ్రామానికి చెందిన ఏదుల లస్మక్క తన ఫిర్యాదులో పేర్కొన్నట్లుగా, తన కుమారుడు ఏదుల రాజ్ కుమార్ 28 మద్యానికి బానిసయ్యాడని కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రాజ్ కుమార్, తన మద్యపానం అలవాటు వల్ల కుటుంబంలో తలెత్తిన సమస్యల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురయ్యాడని ఈ క్రమంలోనే నిన్న రాత్రి 8 గంటల సమయంలో భోజనం చేసి బయటకు వెళ్లిన రాజ్ కుమార్, తిరిగి ఇంటికి రాలేదని మరుసటి రోజు ఉదయం 5 తారీకు 7:30 గంటల సమయంలో,రాజ్ కుమార్ గ్రామంలోని ఒక వేప చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులకు



సమాచారం అందిందని ఈసమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, క్రైమ్ నంబర్ 124/26, సెక్షన్ 194 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై జి. నరేష్ తెలిపారు.

# "తొలి హైందవ సామ్రాజ్య నిర్మాత శివాజీ"



పుణ్యభూమి అయిన భారతావనిలో అనేకానేక దేశ భక్తులు తమ జీవితమే ధర్మంగా, ధర్మ ప్రతిష్టాపనే లక్ష్యంగా, కర్తవ్య పరాయణత్వమే ధ్యేయంగా జీవించి ధన్యులైనారు. వారిలో నిత్య స్మరణీయుడు శివాజీ. శాలివాహన శకం 1596 ఆనంద నామ సంవత్సరం జ్యేష్ఠ శుక్ల త్రయోదశి శనివారం సూర్యోదయాత్ పూర్వం మూడు ఘడియల ముహూర్తాన 1674 జూన్ 6న, చత్రపతి శివాజీ సింహాసనాన్ని అధిష్టించాడు. తద్వారా తొలి స్వరాజ్య సంస్థాపకుడైనాడు. అందుకే జ్యేష్ఠ శుక్ల త్రయోదశిని "హిందూ సామ్రాజ్య దినం"గా జరుపు కుంటారు. నేలకొరిగిన హిందూ ధ్వజాన్ని, మళ్లీ ఉత్తుంగ శిఖరాలలో ఎగురవేసి, మృతప్రాయమై ఉన్న హిందుత్వంలో అమృతాన్ని నింపి, ప్రాణప్రతిష్ట చేసిన మహనీయుడు శివాజీ. అతి సామాన్య బాల్యం, సాహసోపేత యవ్వనం, ప్రదర్శిత ధైర్యం, రాజనీతిజ్ఞత, చతురత, హిందువులలో మేల్కొల్పిన ఆ పూర్ణ దేశభక్తి అజరామరాలు. మహారాష్ట్ర ప్రాంతంలో, యాదవులు స్థాపించిన హిందూ సామ్రాజ్యం, 1307 మార్చి 24 తో ఢిల్లీ సుల్తాను ఖిల్జీ ద్వారా నాశనము చేయబడగా, 350 ఏళ్ళ వరకు మరియొక ఒక హిందూ సామ్రాజ్యమే లేకుండెను.

ఔరంగాబాద్ సమీపాన వేరూడ్ గ్రామానికి చెందిన మాలోజీ రావు అహ్మద్ నగర్ సుల్తాన్ నిజాం షాహీ కొలువులో ఉద్యోగియై, శక్తియుక్తులతో పూనా జాగీరును సంపాదించాడు. మొగలులతో యుద్ధం చేస్తూ 1605 లో మరణించాడు. అప్పటికి మాలోజి రావుకు 5ఏళ్ల శహాజి, 3 ఏళ్ల అరిఫ్ జీ కుమారులు ఉండిరి. మాలోజీ తమ్ముడగు విటోజీ వద్ద పెరగగా, నాటి నిజాం షాహీ కొలువులోని సర్దార్ లఖుజీ రావు కూతురు జిజియాబాయితో శహాజీ వివాహం జరిగింది. చిన్నతనంలోనే అత్త వారి ఇంటికి వచ్చిన జియాకు దేశ పరిస్థితులపై పూర్తి అవగాహన కలిగింది. గోవధలు, దేవాలయాలు విగ్రహాల ధ్వంసాలు, ఆస్తుల దోపిడీలు, ఇళ్ల దహనాలు చూశాక ఆమెలో జుగుప్స రేగింది. బాల్యముననే రామాయణ, భారతాది గ్రంథాల పఠనం మూలంగా, విదేశీ పాలన నుండి విముక్తి కలిగి, రామరాజ్య స్థాపన కావాలనే కోరిక ప్రబలమైన నిలిచింది. జిజియాబాయి తండ్రి లఖుజీ రావు కు ముగ్గురు కుమారులు కాగా, వారి పలుకుబడులు నిజాం షాహికి కన్నెర్ర గావించగా, తన రాజధాని యగు దౌలతాబాద్ కు, ఆయన కుమారులను పథకం ప్రకారం పిలిపించి, నలుగురిని 1629 జూలై 25 ఆషాఢ పౌర్ణమి నాడు హత్య గావించాడు.

శహాజీ మొగలుల వద్ద పనిచేస్తున్న సమయాన, 1630 ఫిబ్రవరి 19వ తేదీన, "భావి హైందవసామ్రాజ్య నిర్మాత" అయిన శివాజీ జన్మించాడు. శహాజీ తన జాగీరు పాలనా నిర్వహణకై, పండితుడు, పాలనాదక్షుడు "దాదాజీ కొండదేవ్" అనే బ్రాహ్మణుని నియమించుకోగా, జిజియాబాయి, కుమారునితో సహా ఆయన పర్యవేక్షణలో ఉండిరి. దాదాజీ కొండదేవ్, శివాజీకి వయసుకు తగ్గ విద్యలు, చక్కని శిక్షణనిచ్చి, పదవ ఏట వివాహం కూడా చేశాడు. వివాహానికి రాలేని తండ్రిని కలవడానికి బెంగళూరు వెళ్ళిన శివాజీకి, తండ్రి బీజాపూర్ ను చూపించగా, తురుష్కుల వల్ల ఉజ్వలమైన విజయనగర సామ్రాజ్యం విధ్వంసం, ఫలితంగా కొల్లగొట్ట బడిన ధనముతో వారు ఆనందంతో తులతూగే సంఘటనలు, హృదయంలో ప్రతిష్ఠితాలైనాయి. శివాజీ స్వాతంత్ర్య భావాలను గ్రహించిన శహాజీ, తన కుమారుని పూనాకు పంపుతూ, శాం రావు రాంఘెకర్ అనే అనుభవజ్ఞుని పీష్వా గా నియమించాడు. దేశభక్తి ఉగ్గుపాలతోనే రంగరించుకున్న శివాజీకి, తల్లి శిక్షణ లోనే రామరాజ్యం వంటి హైందవ సామ్రాజ్యము నిర్మాణం చేయాలని కోరిక స్థిరపడింది. శివాజీ జాగీరు లో రాంఝూ గ్రామపు పటేలు, ఒక స్త్రీని బలత్కారం చేయగా, శివాజీ 1645 జనవరి 28న పటేల్ ను బంధించ, వధించి, కాళ్లు చేతులు నరికించి శిక్షించాడు. అలా క్రమంగా ప్రజల అభిమాన పాత్రుడయ్యాడు. కాశ్మీరం నుండి కావేరి వరకు మధ్యనున్న చాందా గోండు వనం వదిలి, మిగిలిన దేశమంతా తురుష్కుల ఆధీనంలో ఉండెను. దేవగిరి, విజయనగరం రాజ్యాలు స్థాపించాక, రెండుసార్లు శహాజీ చేసిన ప్రయత్నాలు విఫలం కాగా, శివాజీ మిత్రులందరితో భవిష్యత్ సామ్రాజ్య నిర్మాణం కోసం పాటుపడిన దేవాలయం, కొండ గుహ, కీకారణ్యం, ఇసుక తిన్నె లాంటి ప్రదేశాలలో చర్చోప చర్చలు జరిపేవాడు.

మొదట బీజాపూర్ సుల్తాన్ చే నిర్లక్ష్యం కాబడిన "కాన" లోయలోని "తోరణ దుర్గాన్ని" జయించి, హిందూ సామ్రాజ్య నిర్మాణానికి తోరణం కట్టాడు. అందు లభించిన నిధితో, తోరణ దుర్గానికి ఎదురుగా ఉన్న "మురుంబ దేవ" గిరి పై, కొత్త కోటను నిర్మించి "రాజ్ గఢ్" అని పేరు పెట్టాడు. తర్వాత "కువారి" కోటను వశం చేసుకున్నాడు. ఇవన్నీ పదహారేళ్ళ ముక్కు పచ్చలారని ప్రాయంలో శివాజీ చేసిన గొప్ప పనులు. తర్వాత "కొండనా కోట"ను తన స్వరాజ్యంలో కలుపు కున్నాడు. "శివరళ", "సుభాను మంగళి" దుర్గాలను వశపరచు కున్నాడు. ఇంతలో 1648 జూలై 25న శహాజీ, వజీరు ముస్తఫా, బాజీ ఘోర్పడెలు సైన్యంతో శహాజీ బంధించాడు. బీజాపూర్ సుల్తాన్ ను శరణు వేయడమా? తండ్రి ప్రాణమా? స్వరాజ్యమా? అనే ప్రశ్నలకు తల్లి జిజియాబాయి, తన మాంగల్యం కన్నా దేశభక్తిని ప్రోత్సహించి సమాధానం లభింప జేసింది. పురంధర కోటలో ఉన్న శివాజీ, కొద్ది సైన్యానికి ఫతేఖాను సైన్యానికి భీకర యుద్ధం జరగగా, శివాజీకే విజయం చేకూరి, చివరకు 1648 ఆగస్టు 8న ఫతేఖాను ఓడింప బడ్డాడు. పురంధర దుర్గంలో ఫతేఖాను, బెంగళూరులో ఫరాదఖాన్ ఓటమి పాలు కాగా, బీజాపూర్ లో శహాజీ కూడా 1649 మే 16న జేష్ఠ లేక పౌర్ణమి నాడు బంధ విముక్తుడైనాడు. 1654 మే 23న బీజాపూర్ సుల్తాన్ మహారాజ్ పంత్ మరణించగా, ఆయన నలుగురు కుమారుల తగవుల కారణంగా, శివాజీ వారిని బంధించి ఉచిత పదవులు కట్టబెట్టి, నేతాజీ పాల్కర్ అనే సర్దార్ ను అధికారిగా నియమించాడు.

కృష్ణానది సమీప టావలి అధిపతి దౌలత్ రావు మృతి చెందగా, ఆయనకు సంతానం లేక పోగా, ఆయన భార్య దత్త పుత్రునిగా యశ్వంత రావు కు పదవిని ఇచ్చాడు. ఆయన శివాజీ అధికారానికి ఇష్టపడని కారణాన, 1656 లో యుద్ధంలో ఓడించి స్వరాజ్యంలో కలుపు కున్నాడు. దీనిలో అంతర్భాగంగా కొండ ప్రాంతమైన "రాయగిరి" కోట నే కొన్నాళ్ళకు శివాజీ రాజధానిగా "రాయగడ దుర్గం"గా ఏర్పడింది. 1956 నవంబర్ 2న బీజాపూర్ సుల్తాన్ ఆదిల్ షా చనిపోగా, మొగలు సామ్రాజ్య దక్షిణ సుబేదార్ ఐన, ఔరంగజేబు అనుమతిని పొంది, 1957 ఏప్రిల్ 23న రాజ్యంలో కలుపు కున్నాడు. బీజాపూర్ ప్రాంతంనుండి కోండ్వానా, కొంకణ, దండ రాజపురి, భీమండి, కళ్యాణి, మాహు తదితర కోటలను, పోర్చుగీసు వారి నుండి చోళ ప్రాంతాన్ని చేయించాడు. కటావ్, మయని, అష్టి, ఖరాహడ్, సుపే, కొల్హాపూర్, పనాలిఘడ్,ఎగావ్ తదితర కోటలను జయించాడు. ఔరంగజేబు సలహాదారులైన కార తలబ్ ఖాన్, నామదర్ ఖాన్, ఇనాయత్ ఖాన్, షహిస్త ఖాన్, భావ సింహ, జస్వంత్ సింహ తదితరులను ఓడించాడు. అహ్మద్ నగర్, సూరత్ నగరాలను లూటీ చేశాడు. అలా సాగిన శివాజీ జైత్రయాత్ర ఫలితంగా శాలివాహన శక 1596 ఆనంద నామ సంవత్సర జ్యేష్ఠ శుక్ల త్రయోదశి శనివారం సూర్యోదయాత్పూర్వ మూడు ఘడియల సుముహూర్తాన 1674 జూన్ 6 న సింహాసనాన్ని అధిష్టించాడు. రాజ్యాభిషేక అనంతరం రాజ్యారోహణం జరిగింది. ఆంగ్లేయుల రాయబారి హెన్రీ ఆక్సెండర్ మహారాజుకు ప్రణమిల్లి, 1600 రూపములను కానుకగా సమర్పించాడు. తన రాజ్యానికి అష్ట ప్రధానుల పారశీక నామాలను మార్చి, "సంస్కృత పేర్లు" పెట్టాడు. ప్రభుత్వ యంత్రాంగం సంస్కృతంలోనే సాగాలని రాజ్య వ్యవహార కోశము ను తయారు చేయించాడు. 30 సంవత్సరాలు శివాజీ ఆయన అనుచరులు చూపిన పరాక్రమాలు, కర్తృత్వ శక్తి, త్యాగశీలత, ధ్యేయ నిష్ఠ, హిందువులలో నూతనోత్తేజం నింపి, సార్వభౌమాధికార యుక్త స్వరాజ్యం స్థాపించ బడినది. 50 ఏళ్ల సామ్రాజ్య నిర్మాణ కృషి ఫలితంగా, దేహం పూర్తిగా అలసి పోగా, ఆరోగ్యం క్షీణించి, 1680 ఏప్రిల్ 3న చైత్ర శుక్ల పాడ్యమి నాడు శివాజీ తుది శ్వాస వదిలాడు.

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్, 9440595494

# కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో డా.సత్యం శ్రీరంగం పుట్టిన రోజు వేడుకలు

## ముఖ్య అతిథిగా ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత గుప్త

ఎమ్. లక్ష్మి - ప్రత్యక్ష సాక్షి (కూకట్ పల్లి)






కూకట్ పల్లి నియోజకవర్గం శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం జన్మదిన వేడుకలను నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. సత్యం శ్రీరంగం పుట్టిన రోజును పురస్కరించుకొని కేపిహెచ్బి టెంపుల్ బస్ స్టాప్ లో కేపిహెచ్బి కల్చరల్, వెల్ఫేర్ & స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజేష్ శంకర్ గౌడ్, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్ష్యులు కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో శ్రావణి హాస్పిటల్స్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం, పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి కల్వ సుజాత గుప్త, శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్‌పర్సన్ శ్రీరంగం ఇందుమతి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి,కేకే కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కల్వ సుజాత గుప్త మాట్లాడుతూ ప్రజాసేవలో సత్యమన్న మరిన్ని విజయాలు సాధించాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. బాలానగర్ డివిజన్ డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షులు మల్లికార్జున్ యాదవ్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేఖర్ గజానంద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల మహేష్ గౌడ్, సుంకన్న, ఇమ్ము, నరేష్ ఆధ్వర్యంలలో కేక్ లు కట్ చేసి, పండ్లు పంపిణి చేసి, స్వీట్లు పంచి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో విజయ దుర్గ సెంటర్ లో పారిశుద్ధ కార్మికులకు చీరల పంపిణి చేసారు.

ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, సీనియర్ మహిళా నాయకురాలు స్వరూప గౌడ్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, డివిజన్ ల మహిళా అధ్యక్షురాళ్లు గుండ జ్యోతి, విజయ లక్ష్మి, మారుతీ, పొన్నం రజిత, జోజమ్మ, భారతమ్మ, చావీజ డైరెక్టర్ ఫణి కుమార్, అరుణ్ గౌడ్, సృంజిత్ గౌడ్, కనకయ్య ముదిరాజ్, పవన్ గాండ్ల, ఆదిత్య, సంధ్య, ప్రణతి, అరవింద, నరేష్, వెంకటేష్, అయుగేందర్, సాగర్, శ్రీశైలం, శంకర్, ఖలీమ్, విశాల్, నవీన్, ప్రశాంత్, లడ్డు, సాయి, పద్మ, శ్వేతా, జల్ల శివ, ప్రభాకర్, మల్లేష్, అమీర్, పాల్, రమేష్ గుప్త, శ్రీకాంత్, కనకరాజు యాదవ్, అరవింద్ గౌడ్, వెంకీ, శ్రీనివాస్, ఖేరా సింగ్, జ్యోతి, శ్రీను, కలికోట మహేష్, గోవింద్, పవన్, పారిశుద్ధ కార్మికులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ సోదరులు, తదిరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి..

## ఇబ్రహీంపట్నం తహసిల్దార్ వరప్రసాద్

గూడ రమేష్, ప్రత్యక్ష సాక్షి, ఇబ్రహీంపట్నం



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మక్కపేట్ గ్రామ శివారులో గల టాటా స్త్రైవ్ ట్రైనింగ్ సెంటర్ లో శుక్రవారం మండలాధికారులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వరప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో ఒక్కో మొక్క నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో గణేష్, ఎంపీవో రామకృష్ణ రాజు, ఏపిఎం శంకర్, ట్రైన్ సెంటర్ ఆర్గనైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో టిటిడి వారిచే కుంకుమ పూజలు..



ప్రత్యక్ష సాక్షి, సుల్తానాబాద్

సుల్తానాబాద్ శ్రీ కన్యకా పరమేశ్వరి (వాసవి మాత) ఆలయంలో ఈనెల 2 నుంచి 6 వరకు జరుగుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం స్థానిక మహిళలచే లక్ష్మీ అమ్మవారికి కుంకుమ పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పెద్దపల్లి జిల్లా ధర్మాచార్యులు మెంగని చంద్రశేఖర్ , ఎల్లంకి వైకుంఠం, ఈ రామ్మోహన్ రావు లు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల లో జరుగుతున్న కార్యక్రమాలు మారుమూల గ్రామాలలో ఉన్న ప్రజలకు అందుబాటులోకి తేవాలనే ఈ కార్యక్రమాలు చేయడం జరిగింది అన్నారు, ఆలయ పూజారి వల్ల కొండ మఠం మహేష్ , వాసవి మాత దేవాలయం చైర్మన్ చకిలం మారుతి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, పల్లకిషన్ తో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు,

# ప్రతి కుటుంబానికి సొంతింటి కల ప్రగతి పథం

## సకల జన హితం మన ప్రజా ప్రభుత్వం





యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం లోని ఏతొండ గ్రామంలో శుక్రవారం వారం రోజున ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజు పాల్గొని నూతన గృహాలకు రిబ్బన్ కట్ చేసి గృహంలో ప్రవేశించారు..

ఈ సందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కోటగిరి మండలం మొత్తం 459 గృహాలు మంజూరు కాగా అందులో ఎత్తొండ గ్రామంలో 96 మంజూరు చేయగా అందులో 46 పూర్తి అయినవి ప్రతి వ్యక్తికి రెండు అవసరం 1 ఇల్లు 2 ఇల్లాలు 1తోడు 2 గూడు పోయినసారి 3500 గృహాలను మంజూరు ఇచ్చారు ఈ సారి 2000 గృహాలు మంజూరు ఇచ్చారు ఇట్టి కార్యక్రమంలో బోధన్ ఆర్డీవో విజయ కుమారి,ఏ ఎం సి మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు, వైస్ చైర్మన్ అనిల్ కుమార్, స్థానిక సర్పంచ్ శ్వేత సూర్యకాంత్ హౌసింగ్ ఏఈ ఆదర్శ్ గౌడ్ స్కూల్ హెడ్మాస్టర్ అలవేని, కోటగిరి ఎమ్మార్వో గంగాధర్, ఎంపీడీవో విష్ణు, హౌసింగ్ డి ఈ గంగాధర్, ఆర్డబ్ల్యూఎస్ ధనరాజ్, గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన సర్పంచ్ కవిత

ప్రత్యక్ష సాక్షి, సుల్తానాబాద్



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్నిపురస్కరించుకుని సుల్తానాబాద్ మండలం చిన్న బొంకూర్ గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం మొక్కలు నాటడం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అబ్బోజు కవిత బ్రహ్మచారి ఆధ్వర్యంలో పంచాయతీ పరిధిలో వివిధ ప్రాంతాల్లో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించి పెంచాలని గ్రామ ప్రజలకు సూచించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొని మొక్కలు నాటారు.

# జాతీయ రహదారి పక్కన పూల మొక్కలు నాటిన మున్సిపల్



ప్రత్యక్ష సాక్షి మెట్ పల్లి టౌన్ ప్రతినిధి

జగిత్యాల జిల్లా మెట్‌పల్లిహొహొమున్సిపల్ పరిధిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారంహొజాతీయ రహదారి పక్కన పూల మొక్కలు వేప మొక్కలు నాటడం జరిగింది మున్సిపల్ కమిషనర్హొహొశ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని గాలి ఆక్సిజన్ ని అందిస్తాయనిహొహొమానవ మనుగడకు ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం పర్యావరణ రక్షణ అత్యంత అవశ్యకమని అన్నారు నేడు కాలుష్యం అడవుల నరికివేత వలన ప్రకృతి సమతౌల్యం దెబ్బతింటుందని దీనిని నివారించడం అందరి బాధ్యత అని తెలిపినారు కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీ ఓంకార్ నవీన్ కౌన్సిలర్స్ డి ఈ ఎస్ ఐ మహిళలు మున్సిపల్ స్టాఫ్ పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత : సుల్తానాబాద్ జడ్జి దుర్గం గణేశ

ప్రత్యక్ష సాక్షి ,సుల్తానాబాద్



పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సుల్తానాబాద్ మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో న్యాయవాదులతో కలిసి జడ్జి గణేశ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి కి లభించిన విలువైన సంపద పర్యావరణం అని, దానిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలనునాటాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పోద్దాల రవీందర్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ ఆవుల శివకృష్ణ, ఎజిపి దూడంఆంజనేయులు, న్యాయవాదులు మాదూరి ఆంజనేయులు, పడాల శ్రీరాములు, జోగుల రమేష్, పెగడ శ్యామ్ సుందర్, సామల రాజేంద్ర ప్రసాద్, గుర్ల వెంకటేష్, మల్యాల కరుణాకర్, ఆకారపు రామకృష్ణ రెడ్డి, మాదూరి పృథ్వీ, గండి శ్రీనివాస్ , కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# థ్రాంబెక్టమీతో.. స్ట్రోక్‌కు చెక్



పక్షవాతం (స్ట్రోక్) చికిత్సను 2014వ సంవత్సరం కొత్తపుంతలు తొక్కించింది. ఆ ఏడాది అధునాతనమైన చికిత్సా పద్ధతి అందుబాటులోకి వచ్చింది. అదే.. థ్రాంబెక్టమీ. జనరల్ అనెస్తీషియా అవసరం లేని సర్జరీ ఇది. కేవలం లోకల్ అనెస్తీషియాతో స్ట్రోక్ వచ్చిన 24 గంటల్లోగా థ్రాంబెక్టమీ చేస్తే మంచి ఫలితాలు ఉంటాయి. పక్షవాతంతో పోలిస్తే గుండెపోటు నుంచి బయటపడటం చాలా సులువు. గుండె ఎక్కడ ఉంటుందో గుండెపోటు లక్షణాలు కూడా అక్కడే ఉంటాయి. కానీ మెదడులో సమస్య వల్ల తలెత్తే పక్షవాతం లక్షణాలు ఏ కాళ్లూ చేతుల్లోనో కనిపిస్తాయి. అందుకే దీన్ని తొందరగా గుర్తించలేకపోతారు. అంతేకాదు.. గుండెపోటుకు ఒక్క ఈసీజీ చూసి చికిత్సకు సిద్ధం కావొచ్చు. పక్షవాతానికి మాత్రం సీటీ ఆంజియోగ్రామ్, సీటీ స్కాన్ లేదా ఎంఆర్ఐ ఆంజియోగ్రామ్, ఎంఆర్ఐ స్కాన్లు చేస్తారు. వీటిద్వారా వచ్చింది ఏ రకమైన పక్షవాతమో తెలియడం మాత్రమే కాకుండా, నాడీ కణజాలం ఎంతమేరకు ప్రభావితం అయ్యిందనే విషయం కూడా నిర్ధారణ అవుతుంది. ఇలా వైద్యులు సమస్యను పూర్తిగా గుర్తించి, తగిన చికిత్స చేస్తారు.

శరీరంలో కణాలన్నీ ఆరోగ్యంగా ఉండాలంటే కణ కణానికీ నిరంతరం రక్తం సరఫరా కావాలి. మెదడులోని కణాలు కూడా అంతే. ఏ కారణం చేతనైనా మెదడుకు తగినంత రక్తం అందకపోతే ఆయా కణాలు దెబ్బతిని చనిపోతాయి. ఇలా రక్తం అందకపోవడానికి ప్రధానంగా రెండు రకాల కారణాలున్నాయి. మొదటిది ఇస్కిమిక్ స్ట్రోక్. అంటే%ా% మెదడుకు మొత్తం నాలుగు రక్తనాళాలు వెళ్తాయి. ఇందులో రెండు రక్తనాళాలు మెదడు ఎడమవైపుకి, రెండు కుడివైపుకి వెళ్తాయి. వీటిలో ఎక్కడైనా రక్తం గడ్డకడితే అది రక్త ప్రసరణకు ఆటంకం కలిగిస్తుంది. దాంతో మెదడుకు రక్తసరఫరా సరిగా జరగక పక్షవాతం వస్తుంది. దాదాపు 80 శాతం స్ట్రోక్ కేసులకు ఇదే కారణం. ఇక రెండో రకం హెమరేజిక్ స్ట్రోక్. ఈ రకం దానిలో రక్తనాళాల్లో ఏదైనా చిట్లిపోయి, రక్తం బయటికి రావడంతో మెదడులో కణాలు దెబ్బతింటాయి. ఇలాంటప్పుడు వచ్చే పక్షవాతం ఇది. దాదాపు 20 శాతం పక్షవాతం కేసులకు కారణం హెమరేజిక్ స్ట్రోక్.

ఎందుకు వస్తుంది?: పక్షవాతం రావడానికి ప్రధాన కారణం అధిక రక్తపోటు. మధుమేహం కూడా కారణమవుతుంది. బీపీ, మధుమేహం ఇంతకుముందైతే అరవయ్యేండ్ల వయసులో కనిపించేవి. కానీ ఇప్పుడు ముప్పైల్లోనే దాపురిస్తున్నాయి. అందుకే ఈ వయసు వాళ్లలో కూడా పక్షవాతం కనిపిస్తున్నది. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోకుండా జంక్‌ఫుడ్‌కు తినడం, ధూమపానం, మద్యపానం, డ్రగ్స్‌కు ఇప్పటి యువత అలవాటు పడుతున్నది. ఇవన్నీ కూడా పక్షవాతానికి కారణమయ్యేవే. మరో ముఖ్య కారణం అధిక ఒత్తిడి. కార్పొరేట్ ఉద్యోగాలు పెరిగిన తర్వాత చిన్న వయసులోనే అధిక ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. దాంతో నలభై ఏండ్లు దాటకుండానే పక్షవాతానికి గురవుతున్నారు. ఇలాంటి జీవనశైలి కారణాలతోపాటు జన్యుపరమైన అంశాలు కూడా పక్షవాతం రావడానికి దోహదపడతాయి.

పక్షవాతానికి మరో కారణం డైసెక్షన్. దీనిలో రక్తనాళంలోని రెండు పొరలు విచ్చుకుంటాయి. సాధారణంగా రక్తనాళంలో 3 పొరలు ఉంటాయి. వీటిలో మొదటి రెండు పొరలు తెరుచుకుని అందులోకి రక్తం వెళ్తుంది. దానివల్ల పక్షవాతం వస్తుంది. ఎక్కువగా మసాజ్ చేయించుకోవడం, లాంగ్ డ్రైవ్ చేయడం, డ్రైవ్ చేస్తూ మెడ వెనక్కి తిప్పడం వల్ల రక్తనాళాలు మెలితిరిగిపోయి ఇలాంటి సమస్య రావొచ్చు. చిన్నారుల్లో గుండెజబ్బుల వల్ల పక్షవాతం వచ్చే అవకాశాలు ఎక్కువ. ఆ తర్వాత సికిల్‌సెల్ ఎనీమియా, మోయా-మోయా అనే వ్యాధి (దీనిలో రక్తనాళాలు సన్నగా అవుతాయి) లాంటివి చిన్నపిల్లల్లో పక్షవాతానికి కారణమవుతాయి.

ఏం జరుగుతుంది?: మెదడులో నాడీ కణజాలానికి రక్త సరఫరాలో ఆటంకం ఏర్పడినప్పుడు ఆ కణాలకు పోషకాలు, ఆక్సిజన్ అందక అక్కడి కణాలు నశిస్తాయి. ఇలాంటప్పుడు ఏ నాడీ కణజాలం మన శరీరంలో ఏ పనిని నిర్వర్తిస్తుందో%ా% ఆ కణజాలం దెబ్బతినడం వల్ల ఆయా పనులు చేయలేకపోతాం. ఉదాహరణకు కాలు, చెయ్యి కదలికలను నియంత్రించే నాడీ కణజాలానికి రక్తం అందక అది చచ్చుబడిపోతే ఇక కాలు, చెయ్యి కదిలించలేం. మాటకు సంబంధించిన నాడీ కణజాలం దెబ్బతింటే మాట పడిపోవడం, సరిగ్గా మాట్లాడలేకపోవడం లాంటి సమస్యలు వస్తాయి.

సమయం.. అత్యంత కీలకం!: నాడీకణాలు ఒకసారి చచ్చిపోతే ఇక కొత్త నాడీకణాలు ఏర్పడవు. కాబట్టి అవి నశించిపోకుండా చూసుకోవాలి. పక్షవాతం వచ్చినప్పుడు రక్త సరఫరా ఆగిపోయిన చోట ఉన్న కొన్ని కణాలు వెంటనే దెబ్బతింటాయి. నిమిష నిమిషానికీ ఇలా దెబ్బతినే కణాల సంఖ్య పెరుగుతూ పోతుంది. ఒక నిమిషానికి ఏడు వందల కోట్ల (7 బిలియన్ల) న్యూరాన్లు చనిపోతాయి. అందుకే పక్షవాతం వచ్చినప్పుడు ప్రతీ నిమిషం కీలకమైనదే. బ్లాక్ దగ్గర ఉన్న కణాల చుట్టూ కొంతమేర ఉండే కణజాలాన్ని పెనెంబ్రా అంటారు. దీన్ని రిస్క్‌లో ఉన్న కణజాలంగా పరిగణిస్తారు. ఈ కణజాలం ఎంత ఎక్కువ భాగం డ్యామేజి అయితే అంత ఎక్కువ నష్టం ఉంటుంది. సమయం మించిపోతున్న కొద్దీ ఫలితం వేరుగా ఉంటుంది. రిస్క్ కణజాలం మొత్తం డ్యామేజీ అయ్యిందంటే ఇక ఏ చికిత్సా అందించలేం. అందుకే పక్షవాతం వచ్చినప్పుడు రోగిని ఎంత తొందరగా హాస్పిటల్‌లో చేరిస్తే అంత మంచిది.

మొబైల్ స్ట్రోక్ యూనిట్స్: చాలా దేశాల్లో పక్షవాతానికి త్వరగా చికిత్స అందించడానికి ప్రత్యేకమైన అంబులెన్స్ యూనిట్లు ఉంటాయి. వీటిని మొబైల్ స్ట్రోక్ యూనిట్స్ అంటారు. ఈ అంబులెన్స్‌లోనే సీటీ స్కాన్, డాక్టర్, నర్సు అందరూ ఉంటారు. రోగి దగ్గరికి వెళ్లగానే అదే అంబులెన్సులో సీటీ స్కాన్ చేసి, అక్కడే ఇంజెక్షన్ ఇస్తారు. ఇలాంటి యూనిట్లను హైదరాబాద్‌లో కూడా ప్రారంభించే ఆలోచన ఉంది. అయితే మన దగ్గరి మొబైల్ స్ట్రోక్ యూనిట్లో సీటీ స్కాన్‌ను ఉంచలేం. అందువల్ల రోగిని సీటీ స్కాన్ చేయించుకోమని, ఆ రిపోర్ట్స్ వాట్సాప్‌లో పంపించమని వైద్యులు సూచిస్తారు. ఈలోపు అంబులెన్స్ పేషెంట్ దగ్గరికి చేరుకుంటుంది. అక్కడే వెంటనే ఇంజెక్షన్ చేసి రోగిని హాస్పిటల్‌కు తరలిస్తారు. పైగా రోగి హాస్పిటల్ దాకా వచ్చే సమయం మిగిలిపోతుంది కూడా!

ఎలా గుర్తించాలి?: మాటలో తేడా రావడం, నత్తి, సరిగ్గా మాట్లాడలేకపోవడం, విన్నది అర్థం చేసుకోలేకపోవడం, మూతి పక్కకు వెళ్లిపోవడం (ఫేషియల్ పెరాలిసిస్), ఒకవైపు చెయ్యి, కాలు బలహీనం కావడం, ఒక కాలు లేదా ఒక చెయ్యి బలహీనం కావడం, నడిస్తే అడుగులు తడబడటం, మనుషులు ఒక్కరే ఇద్దరుగా కనిపించడం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సీటీ స్కాన్ చేయించాలి. పక్షవాతం నిర్ధారణ జరిగితే చికిత్స మొదలుపెట్టాలి.

చికిత్సతో బాగవుతుందా?: పక్షవాతానికి ఒకప్పుడు చికిత్స లేదు. కానీ గత 15 20 ఏండ్లుగా మంచి చికిత్స అందుబాటులో ఉన్నది. లక్షణాలు కనిపించిన మొదటి నాలుగున్నర గంటలలోగా హాస్పిటల్‌లో చేరాలి. వెంటనే తగిన చికిత్స తీసుకుంటే శరీరంలో ఎలాంటి అవకరాలు ఏర్పడకుండా ఉంటాయి. రోగిని హాస్పిటల్‌లో చేర్చగానే వైద్యులు సీటీ స్కాన్ చేస్తారు. ఇందులో రక్తనాళం చిట్లి రక్తస్రావం కావడం వల్ల పక్షవాతం వచ్చిందా, లేదా బ్లాక్ వల్ల వచ్చిందా అనేది తెలుస్తుంది. రక్తస్రావం వల్ల కాకుండా బ్లాక్ వల్ల వచ్చిన ఇస్కిమిక్ స్ట్రోక్ అయితే వెంటనే క్లాట్ కరగడానికి ఒక ఇంజెక్షన్ ఇస్తారు. ఇది టిష్యూ ప్లాస్మోజెన్ యాక్టివేటర్ (టిపిఎ)లేదా టెనెక్టిప్లేస్ ఇంజెక్షన్. ఇలా ఇంజెక్షన్ ఇవ్వడాన్ని థ్రాంబోలైటిక్ థెరపీ అంటారు. ఈ ఇంజెక్షన్ వల్ల రక్త సరఫరాకు ఆటంకంగా ఉన్న గడ్డ కరిగిపోయి రక్తనాళం తెరుచుకుం టుంది. దాంతో రక్త సరఫరా సాఫీగా జరుగుతుంది. ఫలితంగా కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న నాడీ కణాలకు ఆక్సిజన్ అంది, అవి మెరుగుపడతాయి. ఇంజెక్షన్ ఇచ్చినప్పటికీ రక్తనాళంలో గడ్డ కరగకుండా రక్తనాళం తెరుచుకోకపోతే, మెకానికల్ థ్రాంబెక్టమీ చేస్తారు. అంటే ఎండోవాస్కులర్ థెరపీ ద్వారా కేథటర్ పంపి, క్లాట్ తీసేస్తారు. ఇది 6 గంటలలోపు చేయాలి. కొందరిలో 24 గంటల లోపు కూడా చేయవచ్చు.

ఫిజియోథెరపీ అవసరమే: పక్షవాతం నుంచి కోలుకోవడానికి ఫిజియోథెరపీ అత్యంత ముఖ్యమైన చికిత్స. ఫిజియోథెరపీలో స్ట్రెంథెనింగ్ వ్యాయామాలు చేయిస్తారు. కండరాల్లో స్టిఫ్‌నెస్ పోవడానికి ఇంజెక్షన్లు ఇస్తారు. వాకింగ్ చేయిస్తారు. ఇలాంటి వాటివల్ల పక్షవాతానికి గురైన అవయవాలు తిరిగి శక్తి పుంజుకుంటాయి. వాటి పనితీరు మెరుగుపడుతుంది. థ్రాంబోలైటిక్ థెరపీ ఇంజెక్షన్లు జిల్లా స్థాయిలో అందుబాటులో ఉంటే చికిత్స అక్కడికక్కడే వెంటనే ఇవ్వొచ్చు. అలా హైదరాబాద్ వరకూ వచ్చే టైం మిగులుతుంది. రోగి కోలుకునే అవకాశాలు పెరుగుతాయి.

సర్జరీ ఏంటి?: సాధారణంగా పక్షవాతం (స్ట్రోక్) వస్తే ప్రతి పదిమందిలో నలుగురికి ఇంజెక్షన్ అవసరమైతే, ఇద్దరికి సర్జరీ అవసరం అవుతుంది. అయితే, సర్జరీ అనగానే ఇదేదో పెద్ద కోతపెట్టి చేసే ఆపరేషన్ అని భయపడనక్కర్లేదు. కాలి రక్తనాళం ద్వారా కేథటర్ గుండా స్టెంట్ రిట్రీవర్ అనే పరికరాన్ని క్లాట్ దగ్గరికి పంపించి, దాన్ని తొలగిస్తారు. దీన్ని థ్రాంబెక్టమీ అంటారు. రోగి తొడ భాగంలో చిన్న కోత పెట్టి ఆప్టిక్ ఫైబర్ కేబుల్‌ను రక్తనాళం గుండా మెదడులో మూసుకుపోయిన రక్తనాళంలోకి పంపిస్తారు. తర్వాత సున్నితమైన గొడుగు లాంటి స్టెంట్ రిట్రీవర్‌ను కేథటర్ గుండా పంపిస్తారు. మెదడు రక్తనాళంలో పూడిక ఉన్న చోట స్టెంట్ రిట్రీవర్ గొడుగు లాగా తెరుచుకుని అక్కడ అడ్డంగా ఉన్న గడ్డను తనలోకి లాగేసుకుంటుంది. అప్పుడు దాన్ని బయటికి లాగేస్తారు. రక్తనాళంలో ఏర్పడ్డ గడ్డ తొలగిపోవడంతో రక్త ప్రసరణ సాఫీగా కొనసాగుతుంది.

సర్జరీ.. ఎప్పుడు?: రక్తనాళంలో చిన్న చిన్న గడ్డలు లేదా క్లాట్స్ ఏర్పడినప్పుడు చేతికి ఇంజెక్షన్ ఇస్తే అవి కరిగిపోతాయి. కానీ రక్తనాళంలో ఏర్పడే పెద్ద పెద్ద క్లాట్స్‌ను కరిగించాలంటే ఈ థ్రాంబోలైటిక్ థెరపీ ఇంజెక్షన్‌తోపాటు సర్జరీ కూడా అవసరం అవుతుంది. పక్షవాతం వచ్చిన నాలుగున్నర గంటల తర్వాత హాస్పిటల్‌కు తీసుకువచ్చినా సర్జరీ తప్పనిసరి. ఇంజెక్షన్ ఇవ్వలేని పరిస్థితులు ఉన్నవాళ్లకు కూడా సర్జరీ అవసరం ఏర్పడుతుంది. అంటే థ్రాంబోలైటిక్ ఏజెంట్స్ లాంటి మందులు తీసుకున్నవాళ్లు, అంతకు ముందు నెలలోపు సర్జరీ అయినవాళ్లు, ఇటీవలే స్ట్రోక్ వచ్చినవాళ్లకు థ్రాంబోలైటిక్ థెరపీ చేయలేం. ఇలాంటివాళ్లకు థ్రాంబెక్టమీ సర్జరీ చేస్తారు. సాధారణంగా స్ట్రోక్ వచ్చిన నాలుగున్నర గంటల్లోగా థ్రాంబోలైటిక్ థెరపీ తీసుకోవాలి. ఏ కారణం చేతనైనా హాస్పిటల్‌కు రావడం ఆలస్యం అయినవాళ్లకు ఈ థ్రాంబెక్టమీ మరో దారి చూపిస్తుంది. ఈ సర్జరీని పక్షవాతం వచ్చిన 24 గంటల్లోగా చేయవచ్చు. ఒకసారి చేసిన తర్వాత కూడా ఈ సర్జరీని ఎన్నిసార్లయినా చేయొచ్చు. సర్జరీ తర్వాత పక్షవాత రోగుల్లో 5 నుంచి 20 శాతం మందిలో మెదడులో వాపు రావొచ్చు. వారికి ఓపెన్ సర్జరీ అవసరం పడొచ్చు.

పక్షవాతంతో ఇక భయం లేదు!: ఎంత చెట్టుకు అంత గాలి.. ఇది ఒకప్పటి సామెత. ఎన్ని చెడ్డ అలవాట్లుంటే అన్ని రోగాలు.. ఇది ఇప్పటి మాట. మారిన ఆహార పద్ధతులు, చిన్న వయసులోనే దుర్వ్యసనాల బారినపడటం.. వెరసి ఎప్పుడో 60 ఏండ్లు దాటాక వచ్చే జబ్బులు ఇప్పుడు పాతికేండ్లకే వచ్చిపడుతున్నాయి. అలాంటి వ్యాధుల సరసన పోటీ పడుతున్న జబ్బుల్లో పక్షవాతం ఒకటి. చిన్నవయసులోనే పక్షవాతం బారినపడుతున్న వాళ్ల సంఖ్య రోజురోజుకూ ఎక్కువవుతున్నది. ప్రపంచవ్యాప్తంగా మరణాలకు, అంగవికలత్వానికి పక్షవాతం రెండో కారణంగా మారింది. అలాగని పక్షవాతం బారినపడ్డామని కుంగిపోనవసరం లేదు. త్వరగా హాస్పిటల్‌లో చేరితే పక్షవాతం వచ్చినా కూడా ఎప్పట్లా జీవించే వీలుంది. పక్షవాతం లక్షణాలు, చికిత్సల గురించి అవగాహన పెంచుకుని సకాలంలో గుర్తించి, చికిత్స తీసుకోవాలి.

# వేసవి సీజన్‌లో పుచ్చకాయలను విడిచిపెట్టకుండా తినాల్సిందే..




వేసవి కాలంలో అందరూ చల్లని పదార్థాలను తింటుంటారు. వేసవి తాపం నుంచి తట్టుకోవాలంటే కచ్చితంగా చలువ చేసే ఆహారాలను తినాలి. వేసవి వచ్చిందంటే మనకు ముందుగా గుర్తుకు వచ్చేది పుచ్చకాయలు. ఈ సీజన్ లో మనకు ఈ పండ్లు ఎక్కడ చూసినా కనిపిస్తూనే ఉంటాయి. పుచ్చకాయలను చాలా మంది నేరుగా అలాగే తింటారు. కొందరు జ్యూస్, సలాడ్స్ వంటివి తయారు చేసి తీసుకుం టారు. పుచ్చకాయలను మనం ఎలా తిన్నా సరే మనకు ఆరోగ్యకరమైన ప్రయోజనాలే కలుగుతాయి. వేసవి సీజన్‌లో కచ్చితంగా రోజూ పుచ్చకాయలను తినాలి. ఇవి మన శరీరానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. పుచ్చకాయలను తినడం వల్ల అనేక పోషకాలు కూడా లభిస్తాయి. వీటిని రోజూ ఒక కప్పు మోతాదులో తిన్నా చాలు ఎంతో మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

బరువు తగ్గుతారు..: 00 గ్రాముల పుచ్చకాయలను తింటే కేవలం 16 క్యాలరీల శక్తి మాత్రమే లభిస్తుంది. అలాగే ప్రోటీన్లు 2 గ్రాములు, కార్బొహైడ్రేట్లు 3.3 గ్రాములు, కొవ్వులు 0.2 గ్రాములు, పీచు 0.6 గ్రాములు, సోడియం 27.3 మిల్లీగ్రాములు, పొటాషియం 160 మిల్లీగ్రాములు లభిస్తాయి. అలాగే ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. ఫ్లేవనాయిడ్స్ సైతం సమృద్ధిగా లభిస్తాయి. పుచ్చకాయలను తింటే చాలా స్వల్ప మోతాదులో క్యాలరీలు లభిస్తాయి. కనుక బరువు తగ్గాలనుకునే వారికి ఇవి చక్కని ఆహారం అని చెప్పవచ్చు. వీటిని తింటే చాలా తక్కువగా క్యాలరీలు లభిస్తాయి. పైగా ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఆకలి కూడా వేయదు. దీని వల్ల బరువు తగ్గుతారు. అధిక బరువు ఉన్నవారు రోజూ ఈ పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది.

గుండె, కిడ్నీల ఆరోగ్యానికి..: పుచ్చకాయల్లో అధికంగా ఉండే పొటాషియం మన శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. రక్తం సాఫీగా ప్రసరణ అయ్యేలా చూస్తుంది. దీంతో బీపీ నియంత్రణ లోకి వస్తుంది. హైబీపీ ఉన్నవారు పుచ్చకాయలను రోజూ తింటే ఎంతో మేలు పొందవచ్చు. అలాగే మూత్రాశయ సమస్యలు, మూత్రా శయ ఇన్‌ఫెక్షన్లు, కిడ్నీ స్టోన్లు ఉన్నవారు ఈ కాయలను రోజూ తిం టున్నా లేదా వీటి జ్యూస్‌ను తాగుతున్నాఆయా సమస్యలనుంచి బయట పడవచ్చు. కిడ్నీలు క్లీన్ అవుతాయి. కిడ్నీల్లోని వ్యర్థాలు బయటకు పోతాయి. స్టోన్స్ కరిగిపోతాయి. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. పుచ్చకాయల్లో ఉండే యాటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తా యి. దీంతోకణాలకు నష్టం జరగకుండా నివారించవచ్చు. దీని వల్ల క్యాన్సర్, హార్ట్ ఎటాక్‌వంటి ప్రాణాంతకవ్యాధులురాకుండా అడ్డుకోవచ్చు.

వేసవి తాపం నుంచి ఉపశమనం..: వేసవిలో మన శరీరం సహజంగానే వేడిగా అవుతుంది. శరీరంలో వేడి పెరిగిపోతుంది. డీహైడ్రేషన్ బారిన పడతారు. శరీరంలోని ద్రవాలు త్వరగా బయటకు పోతాయి. కనుక ఈ సీజన్‌లో తప్పకుండా పుచ్చకాయను రోజూ తినాలి. ఇది శరీరంలోని వేడిని బయటకు పంపుతుంది. శరీరం చల్లగా ఉండేట్లు చూస్తుంది. వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. ఎండ దెబ్బ తగలకుండా సురక్షితంగా ఉండవచ్చు. వేసవిలో బయట తిరిగే వారి చర్మం కమిలిపోయినట్లు ఎర్రగా లేదా నల్లగా మారుతుంది. అలాంటి వారు రోజూ పుచ్చకాయలను తినాలి. దీంతో చర్మం సంరక్షించబడుతుంది. చర్మం రంగు మారకుండా ఉంటుంది. ఇలా పుచ్చకాయలను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. కాబట్టి వేసవి సీజన్‌లో మరిచిపోకుండా ఈ పండ్లను తినండి.

# తరచూ రక్త విరేచనాలు అవుతున్నాయి



మా బాబుకు పద్నాలుగు ఏండ్లు. ఆరు నెలల నుంచి తరచుగా విరేచనాలు అవుతున్నాయి. విరేచనం కొద్దికొద్దిగా అయ్యింది. కొన్నిసార్లు రక్తం కూడా పడింది. డాక్టర్ దగ్గరకు వెళ్తే మందులు ఇచ్చారు. వాటిని వాడినప్పుడు తగ్గడం.. కొన్నాళ్లకు మళ్లీ విరేచనాలు అవ్వడం సాధారణమై పోయింది. ఈ ఆరు నెలల్లో బరువు తగ్గాడు. ఎప్పుడూ నీరసంగా ఉంటున్నాడు. పరిష్కారం ఏంటి?

పిల్లలకు అప్పుడప్పుడూ విరేచనాలు కావడం సాధారణమే. వైరస్ ఇన్ఫెక్షన్ వల్ల అలా జరుగుతుంది. అప్పుడప్పుడూ నీళ్ల విరేచనాలు కూడా అవుతాయి. కొన్నిసార్లు వాంతులతో మొదలవుతాయి. కొన్నిరోజులకు తగ్గుతాయి. తగ్గకపోతే లక్షణాన్ని బటి వైద్యం చేయించాల్సి ఉంటుంది. ఓఆర్ఎస్ నీళ్లు తాగడం, ప్రో బ్యాక్టీరియా పదార్థాలు తినడం వల్ల సాధారణ విరేచనాలు తగ్గుతాయి. కానీ ఆరు నెలల నుంచి పదే పదే విరేచనాలు అవ్వడం, రక్తం పడటం, బరువు తగ్గడం, నీరసంగా ఉండటం మంచి లక్షణాలు కావు. దీనికి ఏదైనా బలమైన కారణం ఉందేమో తెలుసుకోవాలి. ఇన్‌ఫ్లమేటరీ బవల్ సిండ్రోమ్ అనే పేగు సంబంధమైన సమస్యలు ఉంటే ఇలాగే అవుతుంది. దానిని క్రాన్స్ డిసీజ్ అంటారు. ఇది పిల్లలకే కాదు పెద్దలకూ వస్తుంది. పేగుల్లో రియాక్షన్ వల్ల ఇన్‌ఫ్లమేషన్ కలుగుతుంది. ఆహారం జీర్ణం కాకపోవడం, రక్తం పోవడం వల్ల రక్తహీనత బారినపడతారు. అందువల్ల నీరసంగా ఉంటారు. మీ ఇంట్లో ఇలాంటి లక్షణాలతో ఎవరైనా ఉన్నారా? అన్నది రాయలేదు. బహుశా లేకపోవచ్చేమో! పిల్లల వైద్యులను.. అలాగే గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్‌ని సంప్రదించి తీవ్రమైన, దీర్ఘకాల వ్యాధి కాదని నిర్ధారించుకోవాలి. ఒకవేళ ఇది ఇన్‌ఫ్లమేటరీ బవల్ సిండ్రోమ్ అయితే దానికి చికిత్స ఉంది. ప్రత్యేకమైన మందులు వాడుతూ, కొన్ని ఆహార నియమాలు పాటిస్తే తగ్గుతుంది. ఏమాత్రం ఆలస్యం చేయకుండా పీడియాట్రీషియన్, గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్‌ని కలవండి.

# పిల్లల తెలివికి కాలుష్యం కాటు



పిల్లలు తమ బాల్యం తొలి సంవత్సరాల్లో ఎక్కువ మోతాదులో

కాలుష్యానికి గురవుతే మెదడులో ఆలోచన, శరీర నియంత్రణకు సంబంధించిన భాగాలపై తీవ్రమైన ప్రభావం పడుతుందట. ఎన్విరాన్‌మెంట్ ఇంటర్నేషనల్ అనే జర్నల్‌లో ప్రచురితమైన ఓ పరిశోధన ఈ విషయం వెల్లడించింది. వాయు కాలుష్యం పిల్లల మెదడు అభివృద్ధికి ముప్పుగా పరిణమిస్తుందని హెచ్చరించింది. స్పెయిన్ దేశానికి చెందిన బార్సెలోనా ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ హెల్త్ ఆధ్వర్యంలో ఈ పరిశోధన జరిగింది. పరిశోధన కోసం 3,626 మంది పిల్లల నుంచి సమాచారం సేకరించారు. వీళ్లంతా పార్టిక్యులేట్ మ్యాటర్ 2.5, పార్టిక్యులేట్ మ్యాటర్ 10, నైట్రోజన్ డై ఆక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ల కాలుష్యం బారినపడిన ప్రాంతాల్లో నివసించేవాళ్లే. పుట్టినప్పటి నుంచి మూడేండ్ల వరకు వాయు కాలుష్యం బారినపడితే శరీర కదలికలు, వినికిడికి సంబంధించిన మెదడు భాగాల్లో నాడుల మధ్య అనుసంధానం తక్కువగా ఉంటుందని ఈ పరిశోధన ఫలితాలు వెల్లడించాయి. అయితే, ఈ ఫలితాలను కచ్చితంగా నిర్ధారించడానికి మరింత అధ్యయనం అవసరమని పరిశోధకులు తెలిపారు.

# వరంగల్ ఆఫీసర్స్ క్లబ్‌లో పలు నూతన అభివృద్ధి పనులను ప్రారంభించిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని..

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

వరంగల్ ఆఫీసర్స్ క్లబ్‌లో చేపట్టనున్న పలు నూతన అభివృద్ధి పనులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శుక్రవారం ముఖ్య అతిథి గా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ, ఆఫీసర్స్ క్లబ్‌ను మరింత ఆధునిక సదుపాయా లతో అభివృద్ధి చేసి సభ్యులకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. క్లబ్ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ఎల్లప్పుడూ సహ కారం అందిస్తామని పేర్కొ న్నారు. క్లబ్ అభివృద్ధి పనులు పూర్తయిన అనంతరం సభ్యుల కు మరింత సౌకర్యవం తమైన వాతావరణం అందు బాటు లోకి వస్తుందని ఆశా భావం వ్యక్తం




చేశారు. ఈ కార్యక్రమం లో ఆఫీసర్స్ క్లబ్ ప్రతినిధులు, సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఆర్మీకి సెలెక్ట్ అయిన యువకుడిని సన్మానించిన లక్ష్మీపూర్ ముదిరాజ్ లయన్స్ యూత్ సభ్యులు.

కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

గొల్లపెల్లి మండలంలక్ష్మీపూర్ గ్రామానికి చెందిన తూడి బాపయ్య-సత్తవ్వ గారి కుమారుడు తూడి సాయి గణేష్ ఇటీవల ఇండియన్ ఆర్మీకి సెలెక్ట్ కావడంతో ముదిరాజ్ లయన్స్ యూత్ సభ్యులు సాయి గణేష్ ను శుక్రవారం సన్మానించారు. ఈసందర్బంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ మా తోటి సభ్యుడు ఆర్మీకి సెలెక్ట్ కావడం చాలా గర్వంగా ఉందన్నారు. అట్లాగే గ్రామ యువకులు సాయి గణేష్ ను ఆదర్శంగా తీసుకొని మన దేశానికి సేవలు అందించడాని కి ముందుకు రావాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో యూత్ సభ్యులు, మ్యాట్నీ తిరుపతి, దాసరి మల్లేష్, తుడి శ్రీకాంత్, మ్యాట్నీ కళ్యాణ్,



శ్రీనివాస్, రోహిత్, విక్కీ నాగరాజు పిట్టల రాజు, పిట్టల రాజేష్, రాకేష్ చందు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శకుంతల మృతికి నివాళులు అర్పించిన కార్మిక నాయకులు..



దొంతి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మల్లాపూర్

మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన బీడీ కార్మిక నాయకురాలు పొలాస శకుంతల అనారోగ్య కారణంగా ఇటీవలే మరణించగా, ఏ ఐ టి యు సి రాష్ట్ర బీడీ కార్మికుల నాయకులు ఎండి మౌలానా శుక్రవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటించారు. బీడీ కార్మికుల సమస్యల పట్ల ఆమె చేసిన సేవలను ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు ఎండి అలీ, బీడీ కార్మిక సంఘాల నాయకులు, టేకేదారులు కిష్టయ్య,రాజేష్, సతీష్,శంకర్, రమేష్, ప్రతాప్, శ్రీనివాస్, మనోజ్, వివేక్, మహేష్, అలాగే చైకర్స్, ప్యాకర్స్,తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటిలో అల్ ఇండియా 1400వ ర్యాంకు సాధించిన విద్యార్థిని.. సన్మానించిన.. జంగా రాఘవ రెడ్డి

సాయి.. ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

హన్మకొండ జిల్లా కాజీపేట మండలం డిజిల్ కాలనీ,భవని నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాతంగి విలియమ్స్ కుమారుడు మాతంగి జాన్ అల్ ఇండియా 1400 వ ర్యాంకు సాధించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అనంత రం జంగా రాఘవ రెడ్డి జాన్ ని శాలువతో సత్కరించి విద్యార్థు లలో ఉన్నత లక్ష్యాలు, క్రమ శిక్షణ,పట్టుదల ఉంటే జాతీయ స్థాయిలో ఉత్తమ విజయాలు సాధించవచ్చని తెలిపారు. విద్యతో పాటుగా స్పోర్ట్స్ లో కూడా నైపుణ్యం సాధించాలని ఆయన సూచించారు. అలాగే మా కాజీపేట నుంచి ర్యాంక్ సాధించడం పట్ల గర్వంగా ఉందని అన్నారు. మా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం లో విద్యార్థుల భవిష్య త్తు కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగానే తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని నూతన విద్యా విధానాన్ని




ప్రవేశ పెట్టింది. కాబట్టి పేద ఉన్నత కుటుంబం లో పుట్టిన పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం చర్య లు చేపట్టింది. మా ప్రభుత్వం ఈ కార్యక్రంలో మాజీ కార్పొరేట ర్ తొట్ల రాజు యాదవ్ 47 వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ సందేల విజయ్ కుమార్, దేవదాస్ , స్వామి, ప్రశాంత్, వంశీ,డీజిల్ కాలనీ వాసులు పాల్గొన్నారు

# వరంగల్ ఆఫీసర్స్ క్లబ్‌లో పలు నూతన అభివృద్ధి పనులను ప్రారంభించిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

వరంగల్ ఆఫీసర్స్ క్లబ్‌లో చేపట్టనున్న పలు నూతన అభివృద్ధి పనులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శుక్రవారం ముఖ్య అతిథి గా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ, ఆఫీసర్స్ క్లబ్‌ను మరింత ఆధునిక సదుపాయా లతో అభివృద్ధి చేసి సభ్యులకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. క్లబ్ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ఎల్లప్పుడూ సహ కారం అందిస్తామని పేర్కొన్నారు. క్లబ్ అభివృద్ధి పనులు పూర్తయిన అనంతరం సభ్యుల కు మరింత సౌకర్యవం తమైన వాతావరణం అందు బాటు లోకి వస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఆఫీసర్స్ క్లబ్ ప్రతినిధులు, సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# కొయ్యూరులో పింఛను దరఖాస్తుల స్వీకరణ : సర్పంచ్ కొండ రాజమ్మ

మల్హర్, ప్రత్యక్ష సాక్షి

మండలంలోని పరిధిలోని కొయ్యూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం పింఛను దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జరిగింది. గ్రామ సర్పంచ్ కొండ రాజమ్మ లబ్ధిదారుల నుండి స్వయంగా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రాజు, సిబ్బంది పాల్గొన్నారు.



# పండిన పంటకు గిట్టుబాటు ధర లేదు.. రైతన్నకు చుక్కలు చూపిస్తున్న ప్రభుత్వం

## ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తాం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

కేసీఆర్ పాలనలో రైతులు రాజులా బ్రతికిన మేము ఇప్పుడు ఇబ్బందులకు గురై వ్యవసాయం చేయలేక పండిన పంట కొనే నాథుడే లేక ఇబ్బందుల గురవుతున్నామని రైతులు మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విజ్ఞప్తి చేశారు. దేవరుప్పుల మండల ధర్మ పురం గ్రామం గుండా వెళుతు న్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని చూసిన రైతులు ఒక్కసారిగా వాహనా న్ని ఆపి,వారి గోడు వెళ్లబోసు కున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ ఎన్నడు లేని విధంగా రైతులను ఇబ్బందులు పెట్టడం కాంగ్రెస్ పార్టీకి తగదు. ప్రభుత్వం మెడలు, వంచైన,రైతుల పక్షాన ఉద్యమిస్తాం, ప్రతి గింజ కొనే వరకు పోరాడుతాం. ఎర్రటి ఎండలో,రైతులను చూస్తే రేవంత్ రెడ్డి కి గోస అనిపిస్తా లేదా. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రైతులకు విత్తనాలు, ఎరువులు ఇవ్వ లేకపోతోంది. సకాలంలో రైతుబంధు ఇవ్వకపోగా.. కనీసం పండిన పంటను మద్దతు ధరకు కొనే పరిస్థితిలో కూడా లేదు.

ఇది ముమ్మాటికీ రైతు వ్యతిరేక ప్రభుత్వం. రైతులు 2 నెలల నుంచి పడిగాపులు కాస్తున్నామని రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఈ ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడాలి. సరిగా లారీలు లేక బస్తా సంచులేక రైతులు ఇబ్బం దులకు గురి అవుతున్నారు. వడ్లు ఇంకా రోడ్ల మీదనే ఉన్నాయి. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి వడ్లు కొనుగోలు వేగవంతం చేసి రైతులని ఆదుకోవాల్సిం దిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి డిమాండ్ చేశారు.

# తాడిచెర్ల ఓసీపీలో ఘనంగా పర్యావరణ దినోత్సవం

## మైన్ ప్రాంగణంలో పచ్చదనం పెంపునకు ఉద్యోగుల చైతన్యం




మల్హర్, ప్రత్యక్ష సాక్షి

భావితరాలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తాడిచెర్ల-1 ఓపెన్ కాస్ట్ మైన్ అధికారులు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మైన్ ప్రాంగణంలో మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు మానవాళికి సవాలుగా మారాయన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, నీటి సంరక్షణ, వ్యర్థాల నిర్వహణపై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టాలని కోరారు. “ఒక్కొక్కరు ఒక్క మొక్క నాటితే, భూమికి గొప్ప సేవ చేసినట్లే” అని ఉద్యోగులను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, కేవీఎన్ మూర్తి, మైన్ మేనేజర్ జి. శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ కే. సురేష్ బాబు, ఎస్టేట్ ఆఫీసర్ రామచంద్ర మూర్తి, ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ రామ్ కుమార్, హెచ్ఆర్ డీజీఎం రమేష్ బాబు పాల్గొన్నారు.

# రెండు రోజుల్లో కొనుగోలు పూర్తి చేయాలి : కాంగ్రెస్ నాయకులు జువ్వాడి

గూడ రమేష్, ప్రత్యక్ష సాక్షి, ఇబ్రహీంపట్నం

రెండు రోజుల్లో మొక్కజొన్న కొనుగోలు పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నిలిచిపోయిన మొక్కజొన్న కొనుగోళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మార్కెఫెడ్ డీఎంతో మాట్లాడి రెండు రోజుల్లో కొనుగోలు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోడిగం రాజు, వైస్ చైర్మన్ ఎల్లాల వెంకట్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ బాశెట్టి హరీష్‌కు ఉత్తమ పాత్రికేయ పురస్కారం



ప్రత్యక్ష సాక్షి మెట్ పల్లి టౌన్ ప్రతినిధి

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి జాతీయ తెలుగు సారస్వత పరిషత్ తెలుగు భాషా చైతన్య సమితి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం రోజున శ్రీకాళహస్తిలో నిర్వహించిన వార్షిక ఉత్తమ పాత్రికేయ పురస్కార ప్రదానోత్సవంలోమెట్ పల్లి పట్టణానికి చెందిన ప్రముఖ జర్నలిస్ట్ బాశెట్టి హరీష్‌కు ఉత్తమ పాత్రికేయ పురస్కారం అందజేశారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన సలహాదారు మహమ్మద్ అహ్మద్ షరీఫ్ శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయిహొహొప్రసాద్ తిరుపతిహొహొపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమ వెన్నం పురస్కారాన్ని ప్రదానం చేసి సత్కరించారు ఈ సందర్భంగా జాతీయ తెలుగు సారస్వత పరిషత్ అధ్యక్షుడు కేశిరాజు రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పాత్రికేయుల సేవలు కీలకమని పేర్కొన్నారు. సమాజ చైతన్యానికి తోడ్పడుతున్న జర్నలిస్టులను గౌరవించడం అభినందనీయమన్నారు కార్యక్రమంలో జ్యోతి దినపత్రిక సంపాదకులు నాంపల్లి శ్రీనివాస్‌తో పాటు పలువురు ప్రముఖులు పాత్రికేయులు పాల్గొన్నారు.

# మొక్కలను పెంచి సంరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ ఇన్చార్జి సబ్ రిజిస్టర్. అనిల్ కుమార్

(మంద గంగాధర ప్రత్యక్ష సాక్షి ప్రతినిధి అనంతపురం)

మొక్కలను పెంచి వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ అని శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం లో భాగంగా సికేపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయ ఆవరణంలో మొక్కలను నాటుతూ ఇన్చార్జి సబ్ రిజిస్టర్ అనిల్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను నాటడం వల్ల మనకు స్వచ్ఛమైన గాలితో పాటు వర్షాలు కూడా సకాలంలో పడతాయని చెట్ల వలన ఎన్నో లాభాలు ఉన్నాయని ఆయన ప్రజలకు సూచించారు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సిబ్బందితోపాటు రైటర్లు ఆఫీసు పనిమీద వచ్చిన క్రయవిక్రయదారులు తదితరులు పాల్గొన్నారు



# మన ఊరి బడి బడిబాట అడ్మిషన్ డ్రైవ్

యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం లోని కొడిచర్ల గ్రామం లో ‘బడిబాట – మన ఊరి బడి’ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు సుగుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించారు ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్య, పుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం, ఇంగ్లీష్ మీడియం సౌకర్యాలు ఉన్నాయని తల్లిదండ్రులకు వివరించి పిల్లలను బడిలో చేర్పించాలని కోరారు.




printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com